



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు 8


# క్రీడల్లో మెరుస్తే భవిష్యత్తు వెలుగులే

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29):** క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు వెలుగైన భవిష్యత్తు ఎదురుంటుందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ విద్యా విహార్ పాఠశాలలో శనివారం రాత్రి జరిగిన వార్షిక క్రీడా దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ చదువులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపాలని

మిగతా 2లో

# దాయరగూడ దళితుల భూమికి భద్రతా కవచం

- హక్కుల కోసం రాజీలేని పోరాటం
- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 29):** రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కల్పించిన హక్కుల పరిరక్షణలో వెనక్కి తగ్గేది లేదని, అన్యాయానికి గురైన కుటుంబాలకు న్యాయం దక్కే వరకూ కమిషన్ అండగా నిలుస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య వెల్లడించారు. కూకట్‌పల్లి మండలం, మూసాపేట్ పరిధిలోని దాయరగూడ, సర్వే నంబర్ 155లో దళితుల పూర్వీకుల భూమి బలవంతపు ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదులు అందడంతో శనివారం ఆయన స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా బాధిత కుటుంబాల సభ్యులు సమస్యను స్పష్టంగా వివరించారు. "మా తాతలు, తండ్రులు 50%-%60 సంవత్సరాలుగా ఇదే భూమిలో నివాసం ఉంటున్నారు. భూ వివాదం న్యాయస్థానంలో కొనసాగుతుండగానే అధికారులు వచ్చి ఇనుప కంచెతో ఫెన్సింగ్ వేసి ఆక్రమించారు. మాకు ముందస్తు సమాచారం లేదు. నోటీసులు ఇవ్వలేదు. నష్టపరిహారమూ

మిగతా 2లో

## గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను... పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి

2 లో



## మెజార్టీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల కైవసం

- అభివృద్ధిని చూసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు ఓటేస్తామంటున్నా ఓటర్లు
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

2 లో



## నేటి నుంచి రెండో విడత నామినేషన్లు

- డిసెంబర్ 14న పోలింగ్, అదే రోజు కౌంటింగ్, ఫలితాలు
- రెండో విడతలో చేవెళ్ల, కందుకూరు డివిజన్‌లో..
- 178 పంచాయతీలు,1,540వార్డు స్థానాలకుఎన్నికలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా అధికార యంత్రాంగం

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : తొలి విడత నామినేషన్ల ప్రకియ ముగిసింది. మలి విడతలో 7 మండలాల్లో నామినేషన్ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. చేవెళ్ల, కందుకూరు డివిజన్‌లోని శంకర్‌పల్లి, మొయినాబాద్, చేవెళ్ల, షాబాద్, ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లోని 178 పంచాయతీ, 1540 వార్డు స్థానాల్లో నామినేషన్లు స్వీకరిస్తారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల నుంచి రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు. మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరిస్తారు. డిసెంబర్ 2న నామినేషన్ల సమర్పణకు గడువుగా నిర్ణయించారు. డిసెంబర్ 3వ తేది నామినేషన్ల పరిశీలన, డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. డిసెంబర్ 14వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడిస్తారు. ఇందుకు సంబంధించి అధికారం యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ఎన్నికల కోడ్‌తో ప్రజావాణి రద్దు

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్29) : ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని ల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిని రద్దు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి యథావిధిగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

# దాయరగూడ దళితుల భూమికి భద్రతా కవచం

మొదటిపేజీ తరువాయి...

అందలేదు" అని చైర్మన్‌కు విన్నవించారు. దీనిపై స్పందించిన చైర్మన్ "కోర్టు పరిధిలో ఉన్న భూమిని న్యాయ ప్రక్రియ మధ్యలో ఉండగానే ఏకపక్షంగా ఆక్రమించడం చట్ట విరుద్ధం. బాధితులకు నోటీసులు, పరిహారం లేకుండా చర్యలు తీసుకోవడం సామాజిక న్యాయ సూత్రాలకు విఘాతం" అని తీవ్రంగా ఖండించారు. ఆక్రమణకు పాల్పడిన హైడ్రా మరియు హెచ్‌ఎండీఏ అధికారులకు చట్టపరమైన నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసుల నమోదు ప్రక్రియను కూడా ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. భూమి తిరిగి బాధిత కుటుంబాల స్వాధీనంలోకి వచ్చేలా న్యాయ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ పర్యటనలో మల్కాజ్‌గిరి రెవెన్యూ డివిజన్ అధికారి శ్యామ్‌ప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పద్మజ, స్థానికులు పాల్గొన్నారు.



బాధితులకు త్వరగా న్యాయం అందేలా రెవెన్యూ, న్యాయ, సాంఘిక సంక్షేమ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని చైర్మన్ అధికారులకు సూచించారు. సమీక్ష అనంతరం ఆయన మాట్లాడుతూ, "భూ వివాదాల పరిష్కారంలో చట్టబద్ధతతో పాటు మానవీయత, బాధితుల ఆత్మగౌరవానికి గౌరవం తప్పనిసరిగా ఉండాలి. దళిత, గిరిజన కుటుంబాల హక్కులు వారికి తిరిగి సంపూర్ణంగా దక్కేలా చర్యల్లో వేగం కనిపించాలి" అని అర్థవంతమైన దిశా నిర్దేశం చేశారు. దళితులు, గిరిజనుల భూముల ఆక్రమణ లను అడ్డుకోవడంలో కమిషన్ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తుందని, న్యాయం గెలిచే వరకూ పోరాటం ఆగదని చైర్మన్ పునరుద్ఘాటించారు.

# క్రీడల్లో మెరుస్తే భవిష్యత్తు వెలుగులే




మొదటిపేజీ తరువాయి...

సూచించారు. క్రీడల్లో క్రమమైన సాధనతో ముందుకు సాగితే జాతీయ, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందడం సులభమని చెప్పారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం అందిస్తాయని, ఓటమి పట్ల నిరుత్సాహపడకుండా మరింత పట్టుదలతో సాధన చేయాలన్నారు. నిత్య సాధన నిలకడైన విజయం అని గవర్నర్ వ్యాఖ్యానించారు. ప్రపంచస్థాయి విజయాలు సాధించాలంటే క్రీడాస్ఫూర్తిని నిలుపుకోవడం ఎంతో ముఖ్యం అని చెప్పారు. అనంతరం క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులను పురస్కరించిన గవర్నర్ చిన్నారులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ దక్షిణ మధ్య ప్రచారక్ శ్రీరామ్ భరత్ కుమార్, ప్రదానోపాధ్యాయురాలు సుచి భరద్వాజ్, ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మెజార్టీ సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల కైవసం



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29):** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా శనివారం తాండూరు మండల పరిధిలోని మల్కాపూర్ క్లస్టర్‌లో సంగం కలాన్, కొత్తల్లాపూర్, మల్కాపూర్ గ్రామాల సర్పంచులు అభ్యర్థులకు మద్దతుగా నామినేషన్ స్వీకరణ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏకగ్రీవమైన గ్రామాల అభివృద్ధికి పది లక్షల నుండి 20 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. సంగం కలాం గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి, కొత్లాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి లతా నవీన్ రెడ్డి, కొత్తలాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పటేల్ జనార్దన్ రెడ్డి నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వీరికి ప్రజలు ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటర్లు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ప్రతిపక్షాలకు అభ్యర్థులు లేక కాంగ్రెస్ పార్టీలోనే పోటాపోటీ నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తుందని అన్నారు. ప్రజలు గ్రామ అభివృద్ధికి సరైన వ్యక్తిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట పై కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు బుయ్యాని అవినాష్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, విజయలక్ష్మి, పండరి, రఘు బోయిని నర్సింలు, మేఘనాథ్ గౌడ్, అమర్నాథ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రవి సిందే, గ్రామాల మద్దతుదారులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ నారాయణరెడ్డి



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్29) :** డిసెంబర్ 8,9 తేదీల్లో కందుకూరు మండలం వావిళ్లకుంట తండాలో నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించారరు. వివిధ దేశాల నుంచి డెలిగేట్స్ విచ్చేస్తున్న సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి గ్లోబట్ సమ్మిట్ వరకు పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని మున్సిపల్‌మిషన్లకు సూచించారు. చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. గుంతలు లేకుండా నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు, నేషనల్ హైవే అధికారులు, తదితరులున్నారు.

# తాండూరు నియోజకవర్గంలో 9 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం...!

- ప్రతి మండలంలో ఒకటి నుంచి నాలుగు పంచాయతీలు ఏకగ్రీవం
- అధికారికంగా ప్రకటించనున్న అధికారులు



పెద్దేముల్ మండల్ దుర్గాపూర్ ఒకే ఒక నామినేషన్ అభ్యర్థి మానెమ్మ

తాండూరు రూరల్/పెద్దేముల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29): పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాల జాతర కొనసాగుతోంది. తాండూరు నియోజకవర్గంలో ఓటింగ్ జరగకుండానే పంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యులు ఎన్నిక కాబోతున్నారు. శనివారం చివరి రోజు జరిగిన నామినేషన్ల స్వీకరణలో తాండూరు నియోజకవర్గంలో ఏకవగ్రీం అవుతున్న పంచాయతీల వివరాలు ఇలా ఉన్నాయి.చివరి రోజు జరిగిన నామనేషన్ల స్వీకరణలో పంచాయతీ సర్పంచులు అభ్యర్థులుగా ఒక్కోక్క దరఖాస్తు మాత్రమే దాఖలు కావడంతో ఆయా పంచాయతీలు ఏకగ్రీవం కానున్నాయి. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒకటి నుంచి నాలుగు పంచాయతీల వరకు ఏకగ్రీవం బాట పట్టాయి. ఇందులో పెద్దేముల్ మండలంలోని సిద్దన్న మడుగు తాండాలో విజయ్, వీరాసింగ్ లు రెండున్నర సంవత్సరాల చొప్పున ఒప్పందంతో పంచాయతీని ఏకగ్రీవం చేసుకున్నారు. అదేవిధంగా దుగ్గాపూర్ సర్పంచ్ గా బుడిగజంగం మంగమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో పాటు ఊరేంటితాండా, ఆత్కూర్ గ్రామాలు కూడా ఏకగ్రీవం కానున్నాయి. ఇక యాలాల మండలంలో లక్ష్మీనారాయణపూర్ గ్రామానికి గుర్రాల నాగమణి ఒక్కరే సర్పంచుగా నామినేషన్ వేశారు.



పెద్దేముల్ మండలం సిద్ధన్నమడుగు తాండ ఒకే ఒక నామినేషన్ అభ్యర్థి విజయ్

దీంతో ఈ గ్రామం ఏకగ్రీవం కానుంది. సంగెంకుర్దులో సుధాలక్ష్మి, కిష్టాపూర్ లో స్వప్నలు ఒకే నామినేషన్ వేయడంతో ఆ గ్రామాలు కూడా ఏకగ్రీవం కానున్నాయి. తాండూరు మండలంలో చిట్టిగణాపూర్ గ్రామంలో పటేల్ విజయ్ కుమార్ ఒక్కరే సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ లో 'ఎస్టీ రిజర్వేషన్ కలిసి రావడంతో ఎరుకలి భీమప్ప ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆ గ్రామం కూడా ఏకగ్రీవం కానుంది. బషీరాబాద్ మండలంలో నామినేషన్ల పర్వం రాత్రి వరకు కొనసాగడంతో మరిన్ని తాండాలు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తున్నాయి.

ఆయా గ్రామాల్లో సర్పంచులతో పాటు వార్డు సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో తాండూరు నియోజకవర్గంలో పెద్దేముల్‌లో 4, యాలాలలో 3. తాండూరు మండలం 1. బషీరాబాద్ మండలం ఒకటి చొప్పున 9 గ్రామాలు ఏకగ్రీవ పంచాయతీలు కాబోతున్నాయి.

## తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం దీక్షా దివస్

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్




**వికారాబాద్,మేజర్‌న్యూస్ (నవంబర్ 29)**: తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం దీక్షా దివస్ అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బీఆర్ఎస్ భవన్ లో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ... తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో అని ప్రకటించిన కేసీఆర్ తరాల తెలంగాణ గోస తీర్చేందుకు గాను ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుని తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టమే దీక్షా దివస్ అని తెలిపారు. స్వరాష్ట్ర పోరాటాన్ని మలుపు తిప్పి, తెలంగాణ నుదుటిరాతను మార్చిన దీక్షా దివస్ రాష్ట్ర ప్రజలకు ఎప్పటికి గుర్తుండిపోయే పండుగ రోజన్నారు. ఆరోజు కేసీఆర్ గారు చేసిన దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం



ఏర్పడింది, ఆయన పాలనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. దీక్షా దివస్ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలతో వందనం చేసి, తెలంగాణ అమర వీరుల స్థూపం (చిత్రపటానికి) పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాటి ప్రత్యేక పోరాట జ్ఞాపకాలను 'దీక్షా దివస్' వేదికగా మరోసారి నెమరేసుకుని తెలంగాణ ఉద్యమ కారులను సన్మానించారు. ఈ సమావేశంలో బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల నామినేషన్‌లల్లో పాల్గొన్న... బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 29)**:

పెద్దేముల్ మండలంలో గ్రామ పంచాయతి నామ్‌నేషన్ల కార్యక్రమంలో భాగంగా నామినేషన్ చివరి రోజు శనివారం తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్‌లు మండలంలోని పెద్దేముల్, తట్టెపల్లితో పాటు పలు గ్రామాలల్లో పాల్గోని ఆ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులచే నామినేషన్ల వేయించారు. తమ పార్టీ అభ్యర్థులు



భారీ విజయంతో గెలవడం ఖాయమని ఇరు పార్టీలకు చెందిన నాయకులు తెలియచేశారు. ఏది ఏ మైన పెద్దేముల్ మండలంలో కాంగ్రెస్ జెండా ఎరుగవేయడం ఖాయమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు ధారాసింగ్ తెలియచేయగా, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పెద్దేముల్ మండలంలో అధిక గ్రామ పంచాయతీలు బీర్ఎస్ పార్టీ గెలువబోతుందన్నారు. వారితో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివస్‌లో భాగంగా రోగులకు పండ్ల పంపిణీ

**బోయపల్లి కొండల్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ సేవా కార్యక్రమం**




ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో శనివారం పోచారం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి నేతృత్వంలో వెంకటాపురంలోని నీలిమ హాస్పిటల్‌లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రక ఘట్టమని తెలిపారు. తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో చేపట్టిన దీక్షతో రాష్ట్ర సాధన సాధ్యమైందని అన్నారు. జై తెలంగాణ నినాదం ప్రతి గుండెను తాకి ఉద్యమాన్ని ఉధృతం చేసిందని, ఆ దీక్ష తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నిజం చేసిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, చింతల రాజశేఖర్, మెట్టు బాల్ రెడ్డి, నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, సామల బుచ్చి రెడ్డి, అకిటి బాల్ రెడ్డి, అబ్బవతి నర్సింహా, సామల సందీప్ రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్, కే.ఏం రెడ్డి, అక్రమ్ అలీ, మీసాల రాజేశ్, పంగ అయోధ్య, షబ్బీర్ ఖాన్, సంతోష్ నాయక్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, కొమ్ముల ప్రశాంత్, నెల్లుట్ల సత్యనారాయణ, సామల సత్తి రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దీక్షా దివస్ : టిఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం

**మేడ్చల్ మేజర్ న్యూస్ నవంబర్ 29**



మేడ్చల్ పట్టణంలో శనివారం దీక్షా దివాస్ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉమ్మడి మండల బి ఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మేడ్చల్ పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి, కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రమని, తెలంగాణ వచ్చుడు కేసీఆర్ సచ్చుడో అంటు ఉద్యమనేత కేసిఆర్ ప్రాణ త్యాగానికైనా తెగించిన రోజు ఉద్యమ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజుగా నిలిచిపోయిందని అభివర్ణించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని కొనియాడారు. దేశంలోనే తెలంగాణను ఆర్థికంగా ముందు వరుసలో నిలిపే విధంగా తయారు చేశారని గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం తిరోగమన పయనం అయిందని కనీసం త్రాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు ప్రజలకు అందడం లేదని, నిరుద్యోగం పెరిగిపోయిందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గంగలో కలిశాయని ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పారు. ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత బి ఆర్ ఎస్ నాయకులపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ ఎస్ దయానంద్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నవీన్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మేడ్చల్ పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీపీ జగన్ రెడ్డి, డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, పీఏసీ చైర్మన్ సురేష్ రెడ్డి, చిన్నోళ్ల భాస్కర్, యూనిస్ పాషా, హరత్ రెడ్డి మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఘనంగా అయ్యప్ప పడిపూజ...

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 29): మణికొండ మున్సిపల్‌లోని మణికొండ క్వార్టర్స్‌లో బతుకమ్మ పార్కులో అయ్యప్పస్వామి మహపడి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పి. శివకృష్ణారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 18 పడి వ సారి అయ్యప్పమాల వేసుకున్న సందర్భంగా మహపడి పూజ నిర్వహించారు. ఈ పూజా కార్యాక్రమంలో మునునాయుడు గురుస్వామి, రాజేంద్రగౌడ్ గురుస్వామి, జ్ఞానేశ్వర్ గురుస్వామి పాల్గొని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్నదాన ప్రసాదం ఏర్పాటుచేశారు.



# మాడ్గుల మండలంలో డిసెంబర్ 3నుండి నామినేషన్ల స్వీకరణ

- మండల వ్యాప్తంగా 34 సర్పంచ్‌లు, 302 వార్డుసభ్యుల స్థానాలకు 11 క్లస్టర్లలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు
- సాధారణ ఎన్నికల నేపధ్యంలో

డిసెంబర్ 1న మాడ్గుల రైతువేదికలో ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక సమావేశం : మాడ్గుల ఎంపిడిఓ, సహాయ ఎన్నికల అధికారిణి విజయలక్ష్మి



సాధారణ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వివరాలు తెలుపుతున్న ఎంపిడిఓ

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): మాడ్గుల మండలంలోని 34 గ్రామపంచాయతిల సర్పంచ్‌లు, 302 వార్డులకు పోటీచేయదలుచుకున్న అభ్యర్థులు డిసెంబర్ 3 నుండి 5వరకు మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 11 నామినేషన్ కేంద్రాలలో ఉదయం 10-30 గంటల నుండి సాయంత్రం 5గంటల లోపు నిర్ణీత ఫార్మెట్‌లో నామినేషన్లు దాఖలు చేయాలని మాడ్గుల ఎంపిడిఓ, సహాయ ఎన్నికల అధికారిణి విజయలక్ష్మి కోరారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా మండలంలోని మాడ్గుల, నల్లజెర్వు, కాశగూడెం గ్రామపంచాయతిలకు సంబంధించిన సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులు మాడ్గుల రైతువేదికలో తమ నామినేషన్‌లు దాఖలు చేయాలని, అదేవిధంగా కొల్కులపల్లి, నర్సాయపల్లి, గుడితాండ జి.పిల సర్పంచ్, వార్డుసభ్యుల అభ్యర్థులు కొల్కులపల్లి రైతువేదికలో, నాగిల్ల, ఫిరోజ్‌నగర్, కాట్రగానితాండ, కొర్రతాండ జి.పిల అభ్యర్థులు నాగిల్ల రైతువేదికలో, అప్పారెడ్డిపల్లి, జయరాంతాండ, పకీరాతాండ జి.పిల అభ్యర్థులు అప్పారెడ్డిపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో నామినేషన్‌లు దాఖలు చేయాలని సూచించారు. అదేవిధంగా అవురుపల్లి, నల్లవారిపల్లి, దొడ్లపహాడ్ జి.పిల అభ్యర్థులు అవురుపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో, కలకొండ, చంద్రాయన్‌పల్లి, సంద్రాల్లగడ్డతాండ జి.పిల అభ్యర్థులు కలకొండ రైతువేదికలో, ఇర్విన్, రాందుగ్యాల, గిరికొత్తపల్లి జి.పిల అభ్యర్థులు ఇర్విన్ రైతువేదికలో తమ నామినేషన్‌లు దాఖలు చేయాలని సహాయ ఎన్నికల అధికారిణి విజయలక్ష్మి తెలిపారు. అదేవిధంగా ఆర్కపల్లి, పల్గుతాండ, జర్పులతాండ జి.పిలకు చెందిన అభ్యర్థులు ఆర్కపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో, బ్రాహ్మణపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి, అన్నెబోయిన్‌పల్లి జి.పిల అభ్యర్థులు బ్రాహ్మణపల్లి రైతువేదికలో , అందుగుల, అంతంపేట, సుద్ధపల్లి జి.పిల అభ్యర్థులు అందుగుల రైతువేదికలో నామినేషన్లు దాఖలు చేయాలని కోరారు. అదేవిధంగా కూభ్యాతాండ, నర్సంపల్లి, పల్లెతాండ జి.పిల అభ్యర్థులు కూభ్యాతాండ గ్రామపంచాయతి కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రంలో తమ నామినేషన్లు దాఖలు చేయాలని మాడ్గుల ఎంపిడిఓ, సహాయ ఎన్నికల అధికారిణి విజయలక్ష్మి పేర్కొన్నారు. ఎన్నికల నియమ నిబంధనావళి, సూచనలు, మార్గదర్శకాలకు సంబంధించి ఎన్నికల సిబ్బందికి డిసెంబర్ 1న ఉదయం 11గంటలకు మాడ్గుల రైతువేదికలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు

అధిక సంఖ్యలో గెలవబోతున్నారు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు29): గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలువబోతున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శనివారం కందుకూరు మండలంలోని సరస్వతి గూడలో మండల శాఖ అధ్యక్షుడు యాధిష్ ఆధ్వర్యంలో మహేశ్వరం,సిరిగిరిపురం గ్రామాల నుండి పలువురు రాంచందర్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాని మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఏపూరి అశోక్,శ్రీకాంత్, నాని,బండ స్వప్న మహేందర్‌లు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ,రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, అంజన్‌కుమార్ గౌడ్,యేల్మేటి దేవేందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ ,ఆకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధన కోసం కేసిఆర్ దీక్ష చరిత్రలో నిలిచింది

### రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిపారు

### - మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



శంషాబాద్,మేజర్ న్యూస్ (నవంబర్ 29) : స్వరాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనదని రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేపట్టిన దీక్ష చరిత్రలో నిలిచిపోయిందని మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలోని జిల్లా టిఆర్ఎస్ కార్యాలయంలో టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనదని చరిత్రలో నిలిచిపోయే దీక్ష పూని స్వరాష్ట్రం తీసుకొచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండలం ఎంపీపీ దుద్యాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల మోహన్ రావు, రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తొలి విడతలో.. ముగిసిన నామినేషన్ల పక్రియ

- రాత్రి 10.35 గంటల వరకు సర్పంచ్ స్థానానికి 581, వార్డు స్థానాలకు 2,520
- సాయంత్రం ఒక్కసారిగా నామినేషన్ వేసేందుకు బారులు తీరిన అభ్యర్థులు
- ఈ నామినేషన్ల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయంటున్న డీపీవో సురేష్ మోహన్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : తొలి విడతలో నామినేషన్ల ప్రకియ ముగిసింది. 174 సర్పంచ్ స్థానాలకు మొదటి రోజు 145 నామినేషన్లు దాఖలు చేయగా, వార్డు స్థానాలకు 119 దాఖలయ్యాయి. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 203, వార్డు స్థానాలకు 688 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజు శనివారం రాత్రి 11 గంటల వరకు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఉదయం 10.30 గంటలకు నామినేషన్ల ప్రకియ ప్రారంభమైనప్పటికీ.. అభ్యర్థులు మధ్యాహ్నం తర్వాత నామినేషన్ కేంద్రాలకు చేరుకున్నారు. సాయతం్రం ఒక్కసారిగా వందల సంఖ్యలో నామినేషన్ వేసేందుకు బారులు తీరారు. రాత్రి 10.35 గంటల వరకు సర్పంచ్ స్థానాలకు 581, వార్డు స్థానాలకు 2,520 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ సంఖ్య పెరిగే అవకాశాలున్నాయని డీపీవో సురేష్ మోహన్ తెలిపారు.

## టీఆర్‌టిఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

### జిల్లా అధ్యక్షుడిగా మాదగోని రమేష్‌గౌడ్



మదగోని రమేష్‌గౌడ్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్29) : తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా రాజునాయర్ హాజరై ఎన్నికలను నిర్వహించారు. టీఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా మాదగోని రమేష్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా జామ కుశాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా కె. రాజునాయక్, అసోసియేట్ అధ్యక్షుడిగా బిక్షపతి, అదనపు ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు, ఉపాధ్యక్షులుగా టి.సులోచన, కార్యదర్శులుగా రాజు, మధుసూధన్, శైలజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ చిన్నారుల మెరుపు ప్రదర్శన

"జిల్లా సైన్స్ సంబురాల్లో చెకుముకి పోటీలో బాలాపూర్ మండలానికి ప్రథమ స్థానం"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 29): సైన్స్ సంబరాల చెకుముకి పోటీల్లో బాలాపూర్ మండలం ప్రతిమ స్థానం లార్డ్స్ ఒలింపియాడ్ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు.రంగారెడ్డి జిల్లా సైన్స్ సంబురాల లో భాగంగా నిర్వహించిన "చెకుముకి" విజ్ఞాన పోటీలో బాలాపూర్ మండలం తరఫున పాల్గొన్న లార్డ్స్ ఒలింపియాడ్ విద్యార్థులు వైష్ణవి, విరాట్, రిషి ప్రథమ స్థానం సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు. జిల్లా స్థాయిలో కూడా వీరు తమ ప్రతిభను చాటుతూ మెరిసి అందరి ప్రశంసలు అందుకున్నారు.

సంప్రదాయ విజ్ఞానాన్ని మరవుతున్న ఈ తరుణంలో, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, మూఢ నమ్మకాలను నివారించేందుకు శివరాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించగా, అది వినూత్నంగా సాగింది.జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను లార్డ్స్ విద్యా సంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.లార్డ్స్ చిన్నారులు సాధించిన ఈ విజయంతో స్థానిక విద్యా రంగంలో మరో మెట్టు ఎక్కినట్లయిందనీ యాజమాన్యం పేర్కొన్నారు.

## విద్య ప్రమాణాలను బలపర్చేందుకు కృషి

### -చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల అకడమిక్ అడిట్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): విద్య ప్రమాణాలను మరింత బలపర్చేందుకు కృషి చేస్తున్నట్లు చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కాంచనలత, శేరిలింగంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కవిత అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అకడమిక్ అడిట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అకడమిక్ అడిట్ నిర్వహించడం వల్ల నాణ్యత పురోగతి సాధించేందుకు కృషి చేస్తుందని, ప్రస్తుతం ఉన్న లోటుపాట్లను గుర్తించడంతో విద్య ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. నిపుణులు సూచించిన ప్రతి సిఫారసును వ్యవస్థీకృతంగా అమలు చేసి సంస్థ, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఉన్నత విద్యసంస్థల నాణ్యత, ప్రమాణాలను అంచన వేయడంలో అకడమిక్ అడిట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బోధన విధానాలు, పాఠ్యా ప్రణాళిక అమలు, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు, పరిపాలన విధానాలు, సహపాఠ్యకార్యకలాపాలపై సమాగ్రవిశ్లేషణ చేసే అవకాశం కల్పిస్తుందన్నారు. అడిట్ ద్వారా లభించే సూచనలు సంస్థ అభివృద్ధి, విద్యార్థుల విజయానికి నిర్మాణాత్మక మార్గదర్శకత్వంగా నిలుస్తాయని ఆమె తెలిపారు. ఈసమావేశంలో వైస్ ప్రిన్సిపల్ డా.రమేష్‌బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ డా.విజయలక్ష్మి, షాజహాన్‌సిద్ధికీ బోధన సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని క్లస్టరలలో సర్పంచ్ పదవికి, జోరుగా నామినేషన్ల పర్వం

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:29): ఆఖరి రోజు సర్పంచుల, వార్డు సభ్యులు దరఖాస్తదారులు పోటా పోటీ మీద దరఖాస్తులు వచ్చాయి అని మండల ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని క్లస్టర ల లో సాయంత్రం 8. గంటలు కూడా ధా టచ్ అని ఎం పి డి ఓ తెలిపారు. చౌదరి గూడెం లో 3. సర్పంచుల కు, ఇంద్రా నగర్ లో2. గుబ్బం పల్లి లో 3. నామినేషన్ లు వేసినట్టు తెలిసింది.

# రాష్ట్రా సాధాణకు దీక్షా దివాస్ అపూర్వ ఘట్టం...

- పీర్జాదిగూడలో ఘనంగా దీక్షా దివాస్..
- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి







**మేడిపల్లి ,మేజర్ న్యూస్ (నవంబర్ 29):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి,మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్తూపానికి పుష్పాంజలి ఘటించి అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం కేసీఆర్ ఇదే రోజు 2009 నవంబర్ 29న తాను సచ్చైనా తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తానని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని తన చావును సైతం లెక్కచేయకుండా నీళ్లు,నిధులు, నియామకల కోసం తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడం కోసం ఆంధ్ర వలస వాదులపై అప్పటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై విరామం ఎరగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా యోధుడుగా పేరు పొందారన్నారు. నేటి తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి రాష్ట్రంలోని గోదావరి నది ప్రవాహాన్ని వొడిసిపట్టి కాళేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులను నిర్మించి బీడు భూములను సైతం పచ్చని పొలాలుగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపి సస్యశ్యామలం చేసి పంటలకు అందించిన అపర భగీరధుడుగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోయారని, గడిచిన10 ఏండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వలో అన్ని వర్గాలప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని మాజీ మంత్రి మల్లారెడ్డి కొనియాడారు. నాడు తెలంగాణ కోసం కేసీఆర్ స్ఫూర్తితో పీర్జాదిగూడలో అనేకమంది ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొని అనేక కార్యక్రమాలను చేసి లాఠి చార్జీలకు,కేసులకు భయపడకుండా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరు మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాష, జావిద్ ఖాన్, బాలరాజు,యాసరం శ్రీనివాస్,కిరణ్ గౌడ్,ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాస్, జోగి రెడ్డి,శంకర్ గౌడ్,శ్రీరాములు గౌడ్,ప్రసాద్,మల్లం వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్,రాధాకృష్ణన్ రావు,జగన్ రెడ్డి,నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సతీష్ రెడ్డి, బుల్లెట్ శంకర్, శ్రీను, అశోక్ రెడ్డి,సోమేష్ గౌడ్, లింగారెడ్డి,అమర్ పటేల్, కృష్ణమూర్తి అంజయ్య నాగిరెడ్డి లక్ష్మీనారాయణ,శివరాజ్,అశోక్ రెడ్డి, సమ్మయ్య, కిరణ్ గౌడ్,ఉద్యమ గాయాలు మానని యోధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కళాకారులు,మహిళలు, యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలి

- కాంగ్రెస్ నాయకుడు దాసరి నర్సిములు బీఆర్ఎస్‌లో చేరిక
- మండలంలో అధిక సర్పంచ్ స్థానాలు గెలచుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



పెద్దేముల్‌లో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌తో చేరిన నర్సిములును కాండువ వేస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః** పెద్దేముల్ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామ పంచాయతి ఎన్నికల నామినేషన్‌లో భాగంగా పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి, బండమీదిపల్లి, పెద్దేముల్‌తో పాటు పలు గ్రామాలల్లో పర్యటించి బీఆర్ఎస్ కార్యకర్తలను కలిశారు. హల్ దీ బెస్ట్, భారీ మెజార్టీతో గెలువాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతి నుండి సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకు పోటి చేసి భారి మెజార్టీతో విజయం సాధించాలన్నారు . కాంగ్రెస్ పార్టీల్లో ఇంటికో నాయకుడు ఉండటం, ఒకరికి ఒకరు కుదురక కొంత మంది కాంగ్రెస్ నాయకులు పార్టీకి రాజీనామలు చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు డీ వై. నర్సిములు కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరుతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పెద్దేముల్ గ్రామ పంచాయతి నుండి నర్సిములును భారీ మెజార్టీతో గెలపించడం ఖాయమన్నారు. అదే విదంగా గాజీపూర్, బండమీదిపల్లి, జైరాంతండాతో పాటు పలు గ్రామా పంచాయతీలు బీఆర్ఎస్ పార్టీ నుండి పోటి చేయనున్న సర్పంచ్‌లు భారీ మెజార్టీతో గెలువబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు సీనియర్ నాయకులు నరేష్‌రెడ్డి (దోర), శీబ్లి , దాసరి ప్రసాద్, తాండూరు సీనియర్ నాయకులు నర్సిములు, సత్తార్‌ఖాన్, బంగ్ల రఘు, చందర్ నాయక్, బోయిని నర్సిములు, కుమ్మరి విఠల్, పురుషప్ప రాంచెంద్రి ,తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ వైస్ చైర్మన్ ఆంజప్ప, మాజీ సర్పంచ్ రాంచెంద్రయ్య,డీలర్ ఆంజప్పతో పాటు తదితరులు పాల్గోన్నారు.



పెద్దేముల్ మండల తట్టెపల్లిలో కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

# చిట్టి ఘనపూర్ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి పటేల్ విజయ్ కుమార్ ఏకగ్రీవం...

- ఎనిమిది మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం



**తాండూర్ రూరల్,మేజర్ న్యూస్(నవంబర్ 29):** తాండూరు మండలం చిట్టి ఘనపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఒకే ఒక్కడు నామినేషన్ వేయడంతో చిట్టి ఘనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి పటేల్ విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా గ్రామంలోని 8 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా గ్రామస్తులు ఎన్నుకున్నారు. దీనితో గ్రామంలో ఎవరు నామినేషన్ వేయకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

## కోత్లాపూర్ గ్రామం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పట్టోళ్ళ చంద్రకళ నామినేషన్



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(నవంబర్ 29):** తాండూరు మండలం కోత్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పట్టోళ్ళ చంద్రకళ వెంకట్ రామ్ రెడ్డి మల్కాపూర్ గ్రామ క్లస్టర్లో శనివారం నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా వార్డు సభ్యులుగా ఈడిగి కిష్టయ్య గౌడ్, చెవిటి లక్ష్మి, కుర్వ మహేశ్వరి, ఎండీ. సలీం, ఎరుకలి బాలమణి, మేకలి లక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. వీరితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రదీప్ రెడ్డి, సందీప్ రెడ్డి,సురేష్,రమేష్,చెవిటి నర్సిములు, రాజు గౌడ్,స్కూటీనిలు పాల్గొన్నారు.

## సూరయపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా శ్రీనివాస్



దౌల్తాబాద్,మేజర్ న్యూస్(నవంబర్ 29): మండలంలోని సూరయపల్లి గ్రామం ఎస్సి రిజర్వుడు కావడంతో బీఆర్ఎస్ అభ్యర్థి గా శ్రీనివాస్ పోటీ చేస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు రొయ్యల బాల్ రాజ్ రమేష్ తెలిపారు. వారు మాట్లాడుతూ... బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మమ్మల్ని గెలిపిస్తుందని తెలిపారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ యువకులు

- గ్రామాలను అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేను చూసి పార్టీలో చేరాం..
- పార్టీల చేరిన యువకులు



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29):** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామానికి చెందిన పందరి రాము, ఇస్మాయిల్ ఆధ్వర్యంలో సంగెం కలాన్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ యువకులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేస్తున్న గ్రామాల అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు యువకులు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యం లో సంగెం కలాన్ గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతూ కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై యువత కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని యువతకు సూచించారు. యువత చెడు మార్గాలను ఎన్నుకోకుండా సత్ మార్గంలో నడవాలని, సమాజానికి సేవ చేసే లక్షణాలు ఉంటే వారికి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు బుయ్యాని అవినాష్ రెడ్డి పాల్గొన్నారు.

# బిజేపిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 29) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిజేపి నాయకులు తిక్కల జంగిలి శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది. ఈ సందర్భంగా తిక్కల జంగిలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనలోనే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని, కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమనే నమ్మకంతో కాంగ్రె పార్టీలో కలవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిగిల్ విండో డైరెక్టర్ నయామోద్దిన్, శ్యామ్ సుందర్‌రెడ్డి, కృష్ణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ, మొక్తాల నర్సింహ్మాగౌడ్, సుదర్శన్ రెడ్డి, జంగారెడ్డి, వెకంట్‌రెడ్డి, బోదాసు జంగయ్య, తదితరులు పాల్గోన్నారు.



# ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న...

## నంది వనపర్తి గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించండి అంటున్న గోరటి వెంకటేశం...

- కమ్యూనిటీ ట్యూషన్, కంప్యూటర్ విద్య తన లక్ష్యం అంటున్న వెంకటేశం
- ప్రతి చిన్నారి ఇంగ్లీష్ చదువు, ఇంగ్లీష్ మాట్లాడే దిశగా అడుగులు వేస్తా
- మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ప్రత్యేకంగా ఏర్పాటు, మహిళ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా
- తన గ్రామ యువతను పెద్ద ఆఫీసర్లు చేయడమే లక్ష్యం
- 100 మంది కి పైగా గ్రూప్-1, గ్రూప్-2 సాధించడం కోసం ప్రోత్సాహాన్ని అందిస్తా
- గ్రామంలో విద్య, ఉద్యోగ అవకాశాలు ఏర్పాటుకు కృషి



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 29): నంది వనపర్తి గ్రామంలో ఉన్నత విద్యా, ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించడమే లక్ష్యంగా పని చేస్తానని గోరటి వెంకటేశం అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన గోరటి వెంకటేశం వేలేకర్లతో మాట్లాడుతూ... సర్పంచ్ ఎన్నికలలో ఇండి పెండెంట్ అభ్యర్థిగా నంది వనపర్తి సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు. నంది వనపర్తి ప్రజలు తనను ఆశీర్వ దించాలని కోరారు. నంది వనపర్తి లో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ తీర్చి దిద్దడం కోసం గొప్ప వ్యూహంతో కమ్యూనిటీ ట్యూషన్ సిస్టం, కంప్యూటర్ విద్య అన్న నినాదంతో ముందుకు వస్తున్నట్లు తెలిపారు. చిన్నతనం నుంచి చిన్నారులు ఇంగ్లీష్ చదువు, ఇంగ్లీషులో మాట్లాడమే లక్ష్యంగా తన విధానాలు రూపొందించుకొని ముందుకు వచ్చినట్లు, తమ పిల్లల భవిష్యత్ తరాల కోసం తనకు ఓటు వేసి సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోరారు. తన గ్రామ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులో తీసుకువస్తానని, గ్రామంలోనే అందుకు కావాల్సిన శిక్షణ నిర్వహణ ఏర్పాటు చేస్తానని తెలిపారు. కుట్టు మిషన్, వస్త్రాలు, చేతిపనులు, మగ్గం వర్క్స్, బ్యూటీ పార్లర్ ఇలా మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని ప్రదర్శింపచేసే శిక్షణ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రాథమిక విద్యార్థులకు సాయంత్రం వేళ రోజు ట్యూషన్ విధానం తీసుకొచ్చి, అందుకోసం ప్రత్యేక భవన నిర్మాణం, ట్యూషన్ కావాల్సిన చదువు మెటీరియల్, చదువు చెప్పేందుకు వాలంటీర్ను ఏర్పాటు చేస్తానని తెలిపారు. గ్రూప్ - 1,గ్రూప్-2, సివిల్స్ కోచింగ్ సెంటర్లను ఏర్పాటుచేసి, అర్హత ఉన్న విద్యార్థులకు ఆఫీసర్లు అవ్వడానికి అన్ని ఏర్పాట్లు, వసతులు సమకూర్చుతానని హామీ ఇచ్చారు. తన గ్రామంలో కనీసం 100 మందికి పైగా గ్రూప్-1, గ్రూప్ -2 ఆఫీసర్లుగా తీర్చిదిద్దడం కోసం భగీరథ ప్రయత్నం చేస్తానని తెలిపారు. తన గ్రామీణ యువత ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందడం తన లక్ష్యంగా పేర్కొన్నారు. నిరుద్యోగ యువత కోసం, ఉద్యోగం సాధించే మార్గాలు చూపుతానని, వారికోసం ప్రత్యేకమైన నైపుణ్య శిక్షణలు అందిస్తానని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక కంప్యూటర్ విద్య శిక్షణ కోసం గ్రామంలోని ప్రతి కమ్యూనిటీ హాల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేసి నిపుణులచే శిక్షణ ఇప్పిస్తానన్నారు. హామీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు నెరవేర్చి చూపిస్తానని, సర్పంచ్ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని, గ్రామీణ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడతానని గోరటి వెంకటేశం పేర్కొన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా సర్పంచ్ కు నిల్చుంటున్న తనను నందిగానపర్తి ప్రజలు ఆశీస్సులు అందించి, మనసారా దీవించాలని కోరారు.

# నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

## –8 క్లస్టర్ పరిధిలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29)ః చేవెళ్ల మండలంలోని 25గ్రామపంచాయతీలకు నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఎంపీడీవో హిమబింధు తెలిపారు. మండలంలో 8క్లస్టర్లుగా విభజించినట్లు చెప్పారు. ముడిమ్యాల క్లస్టర్ పరిధిలోకి ముడిమ్యాల, రావులపల్లి, గొల్లపల్లి, కుమ్మెర, గుండాల క్లస్టర్ పరిధిలోకి గుండాల, అల్లవాడ, చన్‌వెల్లి క్లస్టర్ పరిధిలోకి చన్‌వెల్లి, బస్తేపూర్, మీర్జాగూడ, న్యాలట క్లస్టర్ పరిధిలోకి న్యాలట, తల్లారం, సింగప్పగూడ, ఖానాపూర్ క్లస్టర్ పరిధిలోకి ఖానాపూర్, నాంచేరి, రేగడిఘనాపూర్, దేవరంపల్లి, ఆలూర్ క్లస్టర్ పరిధిలోకి ఆలూర్, అంతారం, హస్తేపూర్, కౌకుంట్ల క్లస్టర్ పరిధిలోకి కౌకుంట్ల, తంగడపల్లి, కమ్మెట క్లస్టర్ పరిధిలోకి కమ్మెట, ఈర్లపల్లి, ఎన్కేపల్లి, గొల్లగూడ గ్రామాలు వస్తాయని, ఆయా గ్రామాలకు సంబంధించిన నామినేషన్లు క్లస్టర్ పరిధిల్లో స్వీకరించడం జరుగుతుందని అన్నారు. నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని, 25గ్రామపంచాయతీల సర్పంచ్ స్థానాలకు, 218వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు, ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందన్నారు.

# తెలంగాణ ద్రోహులు దీక్షా దివస్ చేయడం సిగ్గుచేటు

★తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబర్ 29): తెలంగాణ ఉద్యమానికి సంబంధము లేని వారు దీక్షా దివస్ చేయడం సిగ్గుచేటని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి విమర్శించారు. హత్య చేసే సంతాప సభ పెట్టి సంతాపం తెలిపినట్లుగా దీక్షా దీక్షా దివస్ ఉందని ఆయన అన్నారు. కెసిఆర్ ను అంత మందించాలని తెలంగాణ పట్ల తెలంగాణ ఉద్యమం పట్ల ఉద్యమకారుల పట్ల వ్యతిరేకతను విషాన్ని నింపుకున్నోళ్ళు ఉద్యమకారుల పట్ల పెంచుకొని అవహేళన చేసిన వారే ఈనాడు తెలంగాణ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. చూడాలి నేడు చేయడం కేసీఆర్‌ను పొగడడం చూడంగా ఉందని కప్పాటి అన్నారు.

# లాల్ పహాడ్ చేరస్తాలో పోలీస్ చేక్ పోస్ట్ వద్ద అక్రమ మద్యం తరలిస్తుండగా మద్యం పట్టివేత




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:29): గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో చౌదరి గూడెం మండల పోలీస్ లు లాల్ పహాడ్ చౌరస్తా లో చెక్ పోస్ట్ చెయ్యబడింది. శనివారం నాడు అందజా 4:30 గంటలకు వాహనాల ను ఆపి చెక్ చేయగా %ం%15. ఈ కే 0580 అనే కారులో అక్రమ మద్యం తరలిస్తుండగా మద్యం పట్టివేత జరిగిందని ఎస్ ఐ. విజయ్ తెలిపారు. ఎస్ ఐ. విజయ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చౌదరి గూడెం మండల పరిధిలోని వనం పల్లి గ్రామానికి చెందిన. ఎస్. ఆంజనేయులు, బి. మల్లేశ్ అనే వ్యక్తులు శనివారం నాడు 5 కాటన్ ల బీర్ బటల్స్ ను, కార్ ను షిజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించా మని ఎస్ ఐ. విజయ్ తెలిపారు. నిందితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

# కడ్తాల్‌లో ఘనంగా దీక్షా దివాస్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): కడ్తాల్ మండల కేంద్రంలో శనివారం దీక్షా దివాస్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు కడారి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక ముఖ్య అతిధిగా హాజరై పార్టీ శ్రేణులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అంటూ కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష కోసం సిద్దిపేటకు బయలుదేరి నేటికి 16 యేండ్లు పూర్తయినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ దీక్షతో పాటు ఎందరో అమరులయ్యారని వారి ప్రాణ త్యాగానికి ప్రతిఫలం ప్రత్యేకతెలంగాణ రాష్ట్రమని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం, అనుభవం లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని దశరథ్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూ ఉన్నారని ప్రస్తుతం జరగబోతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు లాయక్ అలీ, నర్సింహ్మా, అశోక్, రామచంద్రయ్య, మహేష్, పాండు నాయక్, దాసు, యాదయ్య, నాగార్జున్, కృష్ణ, జంగయ్య, రాజు, శ్రీకాంత్, సురేష్ , సత్యం, రవి, వెంకటేష్, జగన్, శేఖర్, కుమార్, అంజి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

## ఆర్థిక సాయం అందజేసిన ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : అనా రోగ్యంతో బాద పడుతూ మృతి చెందిన తాడెం గీత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు శనివారం పరమార్శించారు. మండల పరిది లోని రాంపూర్ గ్రామ పంచాయతీ సంగాయిపల్లి గ్రామానికి చెందిన తాడెం గీత గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతి చెందింది. గీత మృతి విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకులు పబ్బ సంపత్ ద్వార తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరత మాజీ వైస్ చైర్మెన్, తాజా మాజీ జడ్పిటీసీ, ఉపపల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ పపల వెంకటేష్ బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు తన ఉప్పల చారిటబు ట్రస్టు సహకారంతో 3వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి చైర్మెన్ శ్రీశైలంయాదవ్, మాజీ ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ భీమమ్మ యాదయ్య, మాజీ సర్పంచ్ మణెమ్మ యాదయ్య, హన్‌మాన్ ఆలయ మాజీ చైర్మెన్ సప్పిడి జానయ్య, బిఆర్ఎస్ గ్రామ అద్యాక్షులు సప్పిడి అంజనేయులు, మాజీ వార్డు సభ్యులు మీసాల అంజనయులు, నాయకులు ఉదయ్ శంకర్, నరసిహ్మారెడ్డి, అనురాధ తిరుపతి, పెంటయ్య, రామ్‌రెడ్డి, పాండు, బోదాస్ నర్సింహ్మా, చిలుకం శేఖర్, మధు, శివ, రమేష్, శశికిరణ్, రాజు, పబ్బ రమేష్, బాలకృష్ణ, శ్రీకాంత్, అజయ్, కిట్టు పాల్గోన్నారు.

# చౌదరి గూడెంలో గుట్టం పల్లి గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన ఈరని జంగయ్య

- ఒక్కసారి ఆశీర్వదించండి - గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా..



చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:29): చౌదరి గూడెం మండల పరిధిలోని గుట్టం పల్లి గ్రామ మూలో సర్పంచ్ పదవికి నామినేషన్ శని వారం నాడు ఈ రని జంగయ్య వేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పెద్దలు మహిళలు అందరూ కలిసి కట్టుగా నన్ను ఆశీర్వదించి సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. నేను అహర్నిశలు శ్రమించి గ్రామాభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనే ఎయిడ్స్ నివారణకు

## తొలి ఔషధం : డా ఉమా గౌరి

● ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ జిల్లాలో ర్యాలీ, అవగాహన సదస్సు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్,29):

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరి అధ్యక్షత వహించారు. జిల్లాలోని నీలిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, అనురాగ్ యూనివర్సిటీ సహకారంతో అనురాగ్ యూనివర్సిటీ ప్రాంగణంలో ర్యాలీ మరియు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలిసి వీధుల్లో నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. హెచ్‌ఐవి-ఎయిడ్స్ నివారణకు సంబంధించి వ్యక్తిగత పరిశుభ్రత, ముందస్తు పరీక్షలు, చికిత్స ప్రాముఖ్యతపై సమాజానికి సందేశాన్ని అందించారు. ర్యాలీ అనంతరం జరిగిన అవగాహన సదస్సులో జిల్లా టిబి, హెచ్‌ఐవి, కుష్టు నివారణ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ శ్రీదేవి ప్రసంగించారు. జిల్లాలో కొనసాగుతున్న టిబి-హెచ్‌ఐవి, కుష్టు నిర్మూలన చర్యలు, కమ్యూనిటీ సేవలు, ప్రభుత్వ ఆరోగ్య వ్యూహాలు మరియు హెచ్‌ఐవి-ఎయిడ్స్ ప్రస్తుత స్థితిగతులపై సమగ్ర వివరణ ఇచ్చారు. హెచ్‌ఐవి పరీక్షల అవసరం, అవగాహన కార్యక్రమాల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.

. తదుపరి కాలేజీ డీన్ డాక్టర్ లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ,.. తమ కళాశాలలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం గర్వకారణమని, విద్యార్థులకు హెచ్‌ఐవి%-%ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు ఆరోగ్య పునాదుల నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా డిఎం హెచ్వో డాక్టర్ ఉమా గౌరి మాట్లాడుతూ,.. విద్యార్థులు మారుతున్న సమాజ పరిస్థితులకు అనుగుణంగా హెచ్‌ఐవి అవగాహనను పెంచుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం వ్యక్తిగత బాధ్యతగా భావించాలని, కమ్యూనిటీ స్థాయిలో హెచ్‌ఐవి అవగాహనను మరింత విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా జిల్లాను ఎయిడ్స్ రహితంగా మార్చగలమన్నారు. అవగాహన ప్రక్రియలో ఫీల్డ్ సిబ్బంది, ఐసీటీసీ కేంద్రాలు మరియు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.

సదస్సులో భాగంగా హెచ్‌ఐవి-ఎయిడ్స్ అంశంపై పోస్టర్ మేకింగ్, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మొమెంటోలతో సత్కరించారు. అదేవిధంగా హెచ్‌ఐవి నివారణ కార్యక్రమాల్లో ఉత్తమ సేవలందించిన ఐసీటీసీ సిబ్బంది మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కూడా సర్టిఫికెట్లు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

చివరగా "హెచ్‌ఐవి రహిత భారతదేశం" సాధన లక్ష్యంగా ప్రతిజ్ఞ స్వీకరించి, ఐఈసీ ఎగ్జిబిషన్ స్టాళ్లను సందర్శిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ సత్యవతి, డాక్టర్ లావణ్య, డిప్యూటీ డెమో వసంత రెడ్డి, నారపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభన, జిల్లాలోని ప్రోగ్రాం నిర్వాహకులు సింహారాజ్, జిల్లా ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ విభాగపు అధికారులు, వైద్య కళాశాల విద్యార్థులు, ఇంజినీరింగ్ విద్యార్థులు, ఐసీటీసీ ఫెసిలిటేటర్లు మరియు స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో హెచ్‌ఐవి నివారణకు, ఆరోగ్య అవగాహనను సమాజవ్యాప్తంగా విస్తరించేందుకు ఈ కార్యక్రమం మరో కీలక ముందడుగుగా నిలిచిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పేర్కొంది.

# విద్యార్థుల ఆవిష్కరణలే భవిష్యత్ పునాది

## - ప్రిన్సిపల్ శ్రీలత




**మేడ్చల్ జిల్లా,ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,29):**

పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, కీసర బ్రాంచ్ లో శనివారం ఎకో ఇన్నోవేషన్స్ ఇంటర్ స్కూల్ పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలత చన్నప్రగడ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ సుశీల్ కుమార్, అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ సీఈఓ డాక్టర్ సన్నీ అగర్వాల్ మరియు గౌరవ అతిథిగా శ్రీనిధి అసెండ్ సీఈఓ డాక్టర్ శృతి భార్గవ చౌబె హాజరయ్యారు.

మొదటగా కార్యక్రమానికి ఆహ్వానించబడిన ముఖ్య అతిథుల చేతుల మీదుగా దీప ప్రజ్వలన జరిగింది. అనంతరం విద్యార్థులు స్వాగత నృత్యములతో అతిథులను, సభను అలరించారు. గ్రీన్ టెక్నాలజీ, పర్యావరణ పరిరక్షణ ప్రధాన నేపథ్యంగా సాగిన ఈ పోటీలలో దాదాపు 15 పాఠశాలల నుండి 200 మంది విద్యార్థుల వరకు పాల్గొన్నారు. ఈ పోటీలలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ కీసరతో పాటు, పల్లవి మోడల్ స్కూల్ అల్వాల్, పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదగ్గుల్, డిస్కవరీ వోక్స్ పబ్లిక్ స్కూల్, ఢిల్లీ వరల్డ్ పబ్లిక్ స్కూల్, రెకెల్ ఫోర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్, శాంతినికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ సైనిక్పురి, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్, శ్రీ వైష్ణవి హై స్కూల్, సిద్దిస్ పాఠశాల, సంస్కృతి కిడ్స్ విద్యార్థులు జూనియర్ స్థాయిలో 5,6 తరగతుల నుండి, సీనియర్ స్థాయిలో 7,8 తరగతుల నుండి పాల్గొన్నారు. పోటీలలో విద్యార్థులు తక్కువ ఘర్షణతో పనిచేసే అయస్కాంత లివిటేటింగ్ విండ్ మిల్, రేయింగ్ రోబోట్, మెట్రో స్టేషన్ లో డ్రోన్, క్రాస్ ఐ వంటి అద్భుతమైన ఎకో ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించారు. తమ సృజనకు రూపమిచ్చిన మోడళ్లను పోటీని తిలకించడానికి వచ్చిన సందర్శకులకు వివిధ పాఠశాలల విద్యార్థులు స్వయంగా వివరించి పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక ఆవిష్కరణలప్రాధాన్యతను సందేశాత్మ కంగా తెలియచేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సన్నీ అగర్వాల్ మాట్లాడుతు, విద్యార్థుల ఆవిష్కరణలు అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్ అనేది వారి సృజనాత్మకత, ఆవిష్కరణల పైననే ఆధారపడి ఉంటుందని తెలిపారు. కేంద్రీకృత సవాళ్లలో పోటీతత్వం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఉత్తేజకరమైన బహుమతులు, అలాగే పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, ప్రాజెక్ట్ గైడ్‌లను, విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకం గా అభినందించింది. చివరిగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, సందర్శకులు, విద్యార్థులు, తల్లిదండ్రుల కు కృతజ్ఞతలు తెలియచేసారు. ఇలాంటి ఆవిష్కర ణల వేదికలు విద్యార్థుల్లో పర్యావరణ సంరక్షణ, పరిశోధనా తత్వాన్ని మరింతగా పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహిస్తామని వెల్లడిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.



## బొంరాస్ పేట్ దుద్యాల మండలాల

# ఏకగ్రీవ గ్రామాలు

బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (శనివారం29) :

| | | |
|---|---|---|
| 1. సాలిండాపూర్ | రిక్కీ బాయ్ | కాంగ్రెస్ పార్టీ |
| 2. మదనపల్లి తండా | శంకర్ నాయక్ | కాంగ్రెస్ పార్టీ |
| 3. జానకంపల్లి | వెంకటమ్మ | కాంగ్రెస్ పార్టీ |
| 4. నాగిరెడ్డిపల్లి | అనిత | కాంగ్రెస్ పార్టీ |
| 5. కట్టు కాల్వ తాండ | కిషన్ నాయక్ | కాంగ్రెస్ పార్టీ |
| 6. టేకుల గడ్డ తాండ | రాము నాయక్ | కాంగ్రెస్ పార్టీ |
| దుద్యాల మండలం | | |
| 1. సంగయ్యపల్లి | వెంకట్ రెడ్డి | కాంగ్రెస్ పార్టీ |

# ఉద్దె మర్రి శ్రీ విష్ణు శివాలయం వద్ద అన్నదానం



శామీర్ పేట,మేజర్ న్యూస్(నవంబర్ 29)

అతి పురాతనమైన అక్కన్న మాదన్నలు నిర్మించిన శ్రీ విష్ణు శివాలయ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దె మర్రి శ్రీ విష్ణు శివాలయ ఆలయం వద్ద శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద మూడు చింతలపల్లి మండల బీజేపీ అధ్యక్షులు తప్పట్ల నరేందర్ గౌడ్ -మంగ పెళ్లి రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి అన్నదానం చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు,రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, మేడ్చల్ కంటెస్టెంట్ బిజెపి ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి నరేందర్ గౌడ్ మంగ దంపతులను శాలువాతో సత్కరించి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ముగిసిన గ్రామ పంచాయతీ నామినేషన్‌ల ప్రకియ




**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 29):** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్‌ల ప్రక్రియ శనివారం ముగిసింది. కొడంగల్ మండలంలో మొత్తం 25 గ్రామ పంచాయతీలుగా ఉండగా సర్పంచ్, వార్డు స్థానాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందించారు. మొదటి రెండు రోజులు మందకోడిగా కొనసాగిన నామినేషన్‌ల పర్వం చివరి రోజు శనివారం భారీ సంఖ్యలో నామినేషన్‌లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కొడంగల్ ఎంపీడీవో కార్యాలయంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అభ్యర్థులు పెద్ద ఎత్తున తమ నామినేషన్‌లను దాఖలు చేశారు.



# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్**

**శామీర్ పేట,మేజర్ న్యూస్(నవంబర్ 29)** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శనివారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేట లో సుమారు రూ 55 లక్షల 50 వేల మున్సిపాలిటీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు స్థానిక నాయకులు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూశామీర్ పేట ప్రాంతంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అత్యవసరమని భావించి మున్సిపాలిటీ నిధులతో ఈరోజు శంకుస్థాపన చేశామని, పనులు వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దిన్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహ యాదవ్, ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి, అలియాబాద్, మూడు చింతల పల్లి మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, దోసకాయల వెంకటేష్, కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ యాదవ్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, నాయకులు విలాసాగరం అశోక్, వైయస్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, దప్పు సాయి బాబా, వంగ రవీందర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# డీపీఆర్వో వెంకటేశం సేవలు అమోఘం

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



డీపీఆర్వోను సన్మానిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్29) : డీపీఆర్వో సిపి. వెంకటేశం సేవలు అమోఘమని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో పదవీరమణ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఆర్వో వెంకటేశం దంపతులకు పూల దండలు వేసి, శాలువాలు కప్పి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. జిల్లా కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బందితో పాటు జిల్లా పౌరసంబంధాల శాఖ అదనపు డీపీఆర్వో బాలేశ్వరి, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అలాగే టీడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు, కోషాధికారి వి. శ్రీనివాసచారి, సాక్షి దిన పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీశైలం, స్వేచ్ఛ జిల్లా బ్యూరో సురేష్, సీనియర్ పాత్రికేయులు జంగయ్య డీపీఆర్వోను ఘనంగా సన్మానించారు. డీపీఆర్వో వెంకటేశం ప్రభుత్వానికి, మీడియాకు, ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. స్నేహపూర్వకంగా మెదలి అందరి మన్నలను పొందారని, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీరమణ అనేది అనివార్యమని, ప్రతీ ఒక్కరూ పదవీరమణ పొందుతారని తెలిపారు. వారి జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉదోగ, సిబ్బంది పాల్గొన్నారు.







# పెద్దేముల్ మండలంలో పంచాయతి నామినేషన్ల ఘట్టం పూర్తి

- నామినేషన్లల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు
- నామినేషన్ క్లష్టర్‌ల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః**

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో శనివారం నాటికి గ్రామ పంచాయతి , వార్డు సభ్యుల నామినేషన్ ఘట్టం ముగిసింది. ఈ నెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున నామినేషన్లను వేశారు. శనివారం చివరి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7.30 నిమిషాల వరకు నామినేషన్లు కొనసాగాయి. నాగులపల్లి, అడ్కిచెర్ల, బండమీదిపల్లి, పెద్దేముల్, గాజీపూర్, తట్టెపల్లి, మంబాపూర్, కందనెల్లితండా, జనగాం,మారేపల్లి, ఇందూరుతో పాటు పలు గ్రామాలల్లో నామినేషన్లు నువ్వా ... నేను అన్నట్లు కొనసాగాయి. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్‌తో పాటు పలువురు పలు గ్రామాలల్లో పాల్గొన్ని నామినేషన్లను వేయించారు. సిద్దన్నమడుతండాతో పాటు పలు గ్రామాలల్లో సర్పంచ్, పలు వార్డులకు ఒక్క చోప్పున నామినేషన్లు వచ్చినట్లు సమాచారం. నామినేషన్ క్లష్టర్‌ల వద్ద ఏలాంటి గోడవలు జరుగకుండా పెద్దేముల్ ఎస్ఐ శంకర్ గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.









## ఓఆర్ఆర్‌పై నుండి గ్యాస్ ట్యాంకర్ బోల్తా





**మేడ్చల్ మేజర్ న్యూస్ నవంబర్ 29:**

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై పెను ప్రమాదం తప్పింది. శనివారం సాయంత్రం మేడ్చల్ వైపు వెళ్తున్న ఓ గ్యాస్ టాంకర్ అధిక వేగంతో అదుపుతప్పి పలు కార్లను ఢీకొడుతూ మునీరాబాద్ గ్రామం వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి కింద పడింది. ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పిందని ఘటన జరిగిన సమయంలో ట్యాంకర్ నుండి గ్యాస్ లీక్ అయి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు.ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్ మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న మేడ్చల్ పోలీసులు మృతిచెందిన ట్యాంకర్ డ్రైవర్ రామరాజు (45) గా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## దీక్షా దివాస్ రోజు ఉద్యమ కారులకు సన్మానం





**మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 29)ః**

1969లో మొదలైన ప్రత్యేక తెలంగాణ నినాదం తెలంగాణ ప్రజలకు ఉత్తేజ పరుస్తూ 2009 న వంబర్ 29 నుండి డిసెంబర్ 9 వరకు తన ప్రాణాలే పనంగా పెట్టి దృడ సంకల్పంతో కేసిఆర్ చేసిన దీక్ష రోజును గుర్తు చేసుకుంటూ శనివారం మణికొండ మున్సిపల్‌లోని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉద్యమ కారులైన బట్ట బీరప్ప, ముత్తంగి లక్ష్మయ్య, సింగదాసరి గణేష్, సింగదాసరి శ్రీబాబు, రావకోలు శ్రైశైలం, చిన్న బీరప్ప, గుట్టమీది రమేష్, ఈదుల కంటి మహేష్, జై రామ్, అందె లక్ష్మణ్‌రావులను శాలువాతో సన్మానించి నాటి జ్ఞాపకాలను పోరాట సన్నివేశాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పుప్పాలగూడ ఎస్ఐసి కూడలి వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బొడ్డు శ్రీధర్, సుమనళిని, బిందు, రేఖ, దేవి, సింధూ, జైరామ్, శశాంత్, యువరాజ్, దస్తగిరి, మందా నరేష్, మోహిసిన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో ఎన్నికలు చట్టబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలి

### ఉమ్మడి మండలాల ఎస్.ఐ రమేష్ కుమార్

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 29):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ మరియు వికారాబాద్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025 ను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా,శాంతియుతంగా నిర్వహించేందుకు ఎం.ఆర్.ఓ మనోహర్ చక్రవర్తి, మరియు వెంకటేశ్వర్లు BNSS సెక్షన్ 164 (పూర్వం CrPC 144) ప్రకారం 25-11-2025 నుండి 17-12-2025 పోలింగ్ రోజు వరకు నిషేధాజ్ఞలు అమలు చేశారని కుల్కచర్ల ఎస్.ఐ రమేష్ కుమార్ తెలిపారు.అదే విధంగా ఎన్నికల సందర్భంలో ప్రతి పౌరుడు మరియు రాజకీయ నాయకులు కొన్ని కీలక సూచనలు పాటించి,ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఖచ్చితంగా అనుసరించాలి అని అన్నారు.ఏ వ్యక్తి గౌరవం, జీవితం, కులం, మతం, సమాజం, ప్రాంతం, జన్మస్థలం తదితర అంశాలపై అవమానకరమైన, అబద్ధపు, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేయకూడదు.ప్రజా వేదికల్లోనూ, సోషల్ మీడియా వేదికల్లోనూ ఎలాంటి చట్ట విరుద్ధమైనా మెసేజ్లు పెట్టరాదు.ఓటుకు డబ్బు, బహుమతులు, మద్యం లేదా ఇతర ప్రయోజనాలు ఇవ్వడం-తీసుకోవడం చట్టపరంగా నేరం.ఎవరు ఇలాంటి చర్యలకు పాల్పడినా వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి.అన్ని సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.తగిన పర్యవేక్షణ లేకుండా గ్రూపుల్లో అశాంతికి దారితీసే సందేశాలు, వదంతులు, తప్పుడు ప్రచారాలు ప్రచారం కావడానికి వీల్లేదు.గ్రూప్‌లో పోస్ట్ చేసిన అనుచిత విషయాలపై గ్రూప్ అడ్మిన్ కూడా చట్టపరమైన చర్యకు గురవుతారు.



ఎన్నికల కాలంలో అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయం, వినియోగం పూర్తిగా నిషేధం.చౌడాపూర్ మండల పరిధిలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు. ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించి,గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా జరిగేలా సహకరించాలి.పోలీసు శాఖ మరియు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినందున, ప్రజలు చట్టాన్ని పాటిస్తూ సహకరించాలని ఉమ్మడి మండలాల ఎస్.ఐ రమేష్ కుమార్ చౌడాపూర్ మండల ప్రజలకు సూచించారు.

# పెద్దేముల్‌లో మెజార్టీ స్తానాలు కాంగ్రెస్ పార్టీ గెలువ బోతుంది

- పార్టీలు మారే నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలి
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 29):** పెద్దేముల్ మండలంలో గ్రామ పంచాయతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలువబోతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు.శనివారం గ్రామ పంచాయతి నామినేషన్ల కార్యక్రమంలో భాగంగా పెద్దేముల్ గ్రామ పంచాయతి సర్పంచ్ అభ్యర్థి బుజ్జమ్మ నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్‌లు పాల్గొని పెద్దేముల్ నామినేషన్ క్లష్టర్‌లో నామినేషన్ వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలు మారే నాయకులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసిన కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

పెద్దేముల్ మండలంలోని 38 గ్రామ పంచాయతీలకు 38 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పలు గ్రామాలల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారన్నారు. వారితో పాటు తాండూరు ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు, జిల్లా యువ నాయకుడు రుద్రారం మహిపాల్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎర్ర బాలప్ప, బస్వరాజ్, విద్యాసాగర్, శోభరాణి, రియాజ్,గోపాలకృష్ణ, నర్సిములు, ముజీఫ్, ఎగ్బాల్, మల్లేశం,ప్రవీన్‌కుమార్, నాగులపల్లి శేఖర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



పెద్దేముల్‌లో నామినేషన్లలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

# సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి మద్దతుతో నిలబడే అభ్యర్థులు సత్తా చాటాలి

- అవకాశం ఉన్న ప్రతి చోట సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయండి
- బిజెపి నేతలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.సదానంద రెడ్డి పిలుపు



**వికారాబాద్,మేజర్ న్యూస్ (నవంబర్ 29):** బిజెపి పార్టీ మద్దతుతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.సదానంద రెడ్డి పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో వికారాబాద్ మండల బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో అవకాశం ఉన్న ప్రతి చోట బీజేపీ పార్టీ కార్యకర్తలు సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని, ప్రస్తుత పరిస్థితులు బిజెపి పార్టీకి అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. కావున కార్యకర్తలు బిజెపి మద్దతుతో పోటీ చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ గౌడ్, అసెంబ్లీ ఇంచార్జ్ నవీన్, పార్లమెంట్ కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి, జిల్లా జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ బస్వలింగం, జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపాల్ రెడ్డి,మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

### : గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ గౌడ్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును ఇవ్వాలని గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన పాపన్న గౌడ్ పోరాటం తెలంగాణ స్వాభిమానానికి నిదర్శన మని పేర్కొన్నారు. 1675లో సర్వాయిపేటలో రాజ్యం స్థాపించి, ఖిలాషాపూర్‌ను రాజధానిగా చేసుకుని గెరిల్లా దళాలతో అనేక కోటలను జయించి గోల్కొండ కోటను కూడా స్వాధీనం చేసుకున్న ధీరుడు పాపన్న గౌడ్ అని గుర్తుచేశారు. మొగల్ సామ్రాజ్య విస్తరణను అడ్డుకున్న తొలి వీరుడు ఆయనేనని తెలిపారు. మహారాష్ట్రలో శివాజీ సామ్రాజ్యం విస్తరించినట్లే, తెలంగాణలో ఔరంగజేబు సైన్యానికి ఎదురొడ్డి పోరాడిన సమకాలిక యోధుడు పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుడి పేరును చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు ఇవ్వడం చారిత్రక న్యాయం అవుతుందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాయనున్నట్లు వెంకటేష్ గౌడ్ తెలిపారు.

# మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

### : తక్కువ ఖర్చులోనే ఉన్నత వైద్య సేవలు




**మేడ్చల్,మేజర్ న్యూస్ (నవంబర్ 29):** మేడ్చల్ జిల్లాలో తొలిసారిగా అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటు ధరల్లో అందిస్తున్న ఆసుపత్రిగా మేడ్చల్ లోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేక గుర్తింపు పొందింది.

మేడ్చల్‌లో మొట్టమొదటి స్ట్రోక్ యూనిట్, క్యాత్ ల్యాబ్ను ఏర్పాటు చేసి, స్ట్రోక్ మరియు గుండె సంబంధిత అత్యాధునిక పరీక్షలు, చికిత్సలకు నాణ్యమైన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే.

ప్రజలకు వైద్యం ఆర్థిక భారం కాకూడదన్న ఉద్దేశంతో, ఆసుపత్రి నిర్వహణ ప్రత్యేక చికిత్సా ప్యాకేజీలను ప్రకటించింది. ఈ ప్యాకేజీల ద్వారా అత్యవసర మరియు సంక్లిష్ట వైద్య చికిత్సలను కూడా తక్కువ ఖర్చులో అందించడం దీని ప్రధాన లక్ష్యంగా పేర్కొంది.

గర్భిణీ మహిళల కోసం ఈ ఆసుపత్రి ప్రత్యేక ప్రసవ ప్యాకేజీని ప్రవేశపెట్టింది. ఈ ప్యాకేజీ కింద సాధారణ ప్రసవమైనా, సిజేరియన్ ప్రసవమైనా ఆసుపత్రి ఖర్చులు, మందులు, ఇతర చికిత్సలు, సదుపాయాలు, అలాగే చిన్నారికి అవసరమైన వైద్య సేవలు అన్నీ కలిపి రూ.49,999కే అందించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

అలాగే, ఎముకలు మరియు కీళ్ల సంబంధిత సమస్యలతో శస్త్రచికిత్స అవసరమైన రోగుల కోసం కూడా ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటించింది. ఇందులో హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీ కోసం అన్ని ఖర్చులు కలిపి రూ.1,50,000, అలాగే పూర్తి మోకాలి జాయింట్ మార్పిడి సర్జరీ కోసం అన్ని ఖర్చులు కలిపి రూ.1,20,000కే నిర్వహించనున్నట్లు తెలిపింది.

ఈ ప్రత్యేక వైద్య ప్యాకేజీలు మరియు సేవలను మేడ్చల్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేసింది. త్వరలోనే మరిన్ని వ్యాధులు, చికిత్సలు మరియు శస్త్రచికిత్సల కోసం కూడా అందుబాటు ధరల్లో కొత్త ప్యాకేజీలు విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నట్లు ఆసుపత్రి నిర్వహణ స్పష్టం చేసింది.

తక్కువ ఖర్చు, నాణ్యతతో కూడిన వైద్య సేవల లక్ష్యంతో పనిచేస్తున్న మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేడ్చల్ ప్రజారోగ్యానికి భరోసా ఇచ్చే విశ్వసనీయ ప్రధాన వైద్య కేంద్రంగా నిలుస్తోంది.

## సిపిఎం నుంచి కాంగ్రెస్‌లో చేరిక

కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 29): కొందుర్గు మండల కేంద్రానికి చెందిన సిపిఎం మండల కన్వీనర్ రాయికంటి గోపాల్ శనివారం సిపిఎం పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాయికంటి గోపాల్‌కు పిఏసిఎస్ చైర్మెన్ చిట్టెం దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాయికంటి గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడినై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి సభ్యులు కావలి యాదయ్య, మాజీ సర్పంచ్ బండమీది పెంటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్, బి పాపయ్య, బి నర్సింలు, జె ప్రవీణ్, దుర్గని శ్రీను, టి రాంచంద్రయ్య, జి నరేందర్ గౌడ్, ఎం వేణుగోపాల్ గౌడ్, జి సుదర్శన్ గౌడ్, చిన్నరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బీటీ రోడ్డును తవ్వినా పట్టించుకోరా

▶▶ మూన్నాళ్ళ ముచ్చటగా నూతన రోడ్లు ▶▶ తమ స్వలాభం కోసం ప్రజాధనాన్ని వృధా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 29):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి పహాడీ షరీఫ్ నుండి మామిడిపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో మున్సిపల్ అధికారుల అనుమతులు లేకుండా, ఓ ఫంక్షన్ హాల్ యజమాని తన స్వలాభం కోసం బీటీ రోడ్డును జెసిబి సహాయంతో అడ్డంగా తోవ్వేశాడు. దీంతో ఆ రహదారిలో ప్రయాణించే ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగి ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు రోజులుగా పనులు జరుగుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ప్రతిరోజు పహాడీ షరీఫ్ గ్రామ రహదారులు శుభ్ర పరచడానికి వచ్చే మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ కు తవ్విన రోడ్డు కనిపించిన, పై అధికారులకు ఫిర్యాదు చేయకపోవడం పై అంతర్యం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డు అడ్డంగా తవ్వడంతో విద్యార్థులు, వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. పహాడీ షరీఫ్ ప్రధాన రహదారిలో గతంలో గుంతల మయంగా ఉండి ప్రజలు అనేక ఇబ్బందులు పడడంతో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కృషితో రూ. 3.10 కోట్ల నిధులతో గత సంవత్సరంలో బీటీ రోడ్డును నిర్మిస్తే, ప్రస్తుతం ఆ రోడ్డును ధ్వంసం చేస్తున్న అధికారుల పట్టించుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పహాడీ షరీఫ్ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా రోడ్డు కోసం ఎదురుచూసి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో నిర్మించిన బీటీ రోడ్డును, నేడు తమ స్వలాభం కోసం ధ్వంసం చేస్తున్న వ్యక్తులపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇర్విన్‌లో ఘనంగా దీక్షా దివాస్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): మాడ్గుల మండలం ఇర్విన్‌లో శనివారం బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, బిఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రసాధన కొరకు ప్రాణాలను ఫణంగా పెట్టి బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష స్వరాష్ట్ర ఉధ్యమానికి ఊపిరిపోసిందన్నారు. 2009 నవంబర్ 29న అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలకులు కేసీఆర్‌ను అరెస్ట్‌చేస్తే జైలులోనే దీక్షను ఆరంభించి ఆరోగ్యం క్షీణించగా హైద్రాబాద్ నీమ్స్‌కు తరలించినప్పటికి కేసీఆర్ దీక్ష కొనసాగించడంతో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సానుకూలంగా స్పందించినట్లు వారు వివరించారు. అమరుల త్యాగాలు, కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించినట్లు వారు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ, మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్, బిఆర్ఎస్ నాయకులు కొప్పుల వెంకటయ్యగౌడ్, పబ్బు యాదయ్యగౌడ్, జార్జిరెడ్డి, కలకొండ విక్రమ్ పాల్గొన్నారు.

# బండోనిగూడ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ నామినేషన్

### బిఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిత్వంతో పాటు 8వార్డులకు నామినేషన్లు దాఖలుచేసిన అభ్యర్థులు



నందిగామ, మేజర్‌న్యూస్ (నవంబర్ 29):నందిగామ మండలం బండోనిగూడ సర్పంచ్ అభ్యర్థిగా శనివారం మాజీ సర్పంచ్ జెట్ట కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ మద్ధతుతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల కోలాహలం మధ్య జెట్ట కుమార్ సర్పంచ్ అభ్యర్థిత్వంతో పాటు 8మంది వార్డుసభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. వార్డుసభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఎత్తిన చంద్రకళ బాలరాజ్, జలగూడెం సరిత శ్రీను, బాగోళ్ల కుమార్, జాలగూడెం పల్లవి మహేంద్రర్, కూతురు బుచ్చయ్య, పట్నం రాజయ్య, జక్కని నవీన్ , మెగావత్ రాము ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



## అభ్యుధయభారత్ ఫౌండేషన్ చైర్మన్ ఎస్.పి.ఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన దివంగత కేంద్ర మాజీ మంత్రి సూధిని జైపాల్‌రెడ్డి సోదరులు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మామ, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డికి మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు, సూధిని అభిమానులు శనివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన ఆయురారోగ్యాలతో ఆనందంగా వుండాలని ఆకాంక్షిస్తూ స్థానికంగా వున్న ఆలయాలలో ప్యత్యేక పూజలు నిర్వహించారు. ఎస్.పి.ఆర్‌కు శుభాకాంక్షలు తెలిపినవారిలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు, కె.పి డెవలపర్స్ అధినేత కొత్త పాండుగౌడ్, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, అందుగుల మాజీ సర్పంచ్ జయలక్ష్మిరాజు, తెలంగాణ కుమ్మరసంఘం రాష్ట్ర నాయకులు సిరసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతి, కాంగ్రెస్ సీనియర్‌నేతలు మసున విష్ణునేత, యువజన కాంగ్రెస్ మండల మాజీ ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాలకూర్ల రాజుగౌడ్‌తో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు. అదేవిధంగా రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటి ఎస్సీసెల్ వర్కింగ్‌ప్రెసిడెంట్ జింకల భాస్కర్ సూధిని పద్మారెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి చొరవతో ఫిరోజ్‌నగర్‌లో తీరనున్న కరెంట్ కష్టాలు

▶▶ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఫిరోజ్‌నగర్‌ను సందర్శించి సమస్యలు పరిశీలించిన ఏడిఈ బాలకృష్ణ

▶▶ రైతులు, గ్రామస్థులతో వివరాలు తెలుసుకొని సమస్య పరిష్కారానికి హామి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 29): తమ గ్రామపంచాయతి పరిధిలో పలుచోట్ల విద్యుత్ స్థంభాలు శిధిలావస్థకు చేరి విరిగిపడేందుకు సిద్ధంగా వున్నట్లు, మరికొన్నిచోట్ల విద్యుత్ వైర్లు చేతికందేలా ప్రమాదకరంగా మారినట్లు మాడ్గుల మండలం ఫిరోజ్‌నగర్ (పేట) రైతులు, నాయకులు ఈనెల 28న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నపించినట్లు కాంగ్రెస్ నాయకులు గోసుల వెంకటేష్‌యాదవ్ తెలిపారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఫిరోజ్‌నగర్‌ను సందర్శించి గ్రామస్థులు, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆమనగల్లు ఏడిఈ బాలకృష్ణ, మాడ్గుల ఇంచార్జ్ ఏఈ లను ఆదేశించడంతో శనివారం ఏడిఈ బాలకృష్ణ విద్యుత్‌శాఖ ఉద్యోగులతో కలిసి రైతుల పొలాల్లో చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ వైర్లు, పలుచోట్ల విరిగిపడడానికి సిద్ధంగా వున్న స్థంభాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టనున్నట్లు హామి ఇచ్చినట్లు వెంకటేష్‌యాదవ్ వివరించారు. తమ గ్రామస్థుల ఇబ్బందిని తెలిపిన వెంటనే పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపిన ఎమ్మెల్యే కసిరెడ్డికి, స్పందించి అధికారులకు ఈ సందర్భంగా ఫిరోజ్‌నగర్ గ్రామస్థులు, రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన వివరించారు.

## మౌలాలిలో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటా

### కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ లోని వివిధ కాలనీలలో అధ్వాన్నం గా మారిన రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ గున్నాల సునీ త శేఖర్ యాదవ్ హామీనిచ్చారు. శనివారం ఆమె, సాయినాథాపురం కాలనీ సెక్రటరీ విశ్వనాథంతో కలిసి మార్కెట్ రోడ్డును పరిశీలించారు. మార్కెట్ రోడ్డు ఎంత దయనీయ స్థితిలో ఉందని, ఎన్నో ఏళు గా ఈ రోడ్డు ప్రతిపాదన దశలోనే ఉందని ఇకనైనా రోడ్డు వేయించాలని విశ్వనాథం కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ... సాయినాథాపురం మార్కెట్ రోడ్డు తప్పకుండా వేయిస్తానని చెప్పారు.

# మౌలాలిలో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటా : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ లోని వివిధ కాలనీలలో అధ్వాన్నం గా మారిన రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ గున్నాల సునీ త శేఖర్ యాదవ్ హామీనిచ్చారు. శనివారం ఆమె, సాయినాథాపురం కాలనీ సెక్రటరీ విశ్వనాథంతో కలిసి మార్కెట్ రోడ్డును పరిశీలించారు. మార్కెట్ రోడ్డు ఎంత దయనీయ స్థితిలో ఉందని, ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు ప్రతిపాదన దశలోనే ఉందని ఇకనైనా రోడ్డు వేయించాలని విశ్వనాథం కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ... సాయినాథాపురం మార్కెట్ రోడ్డు తప్పకుండా వేయిస్తానని చెప్పారు.ఇటీవల జరిగిన జిహెచ్ఎంసి 12వ సమా వేశంలో తాను రోడ్ల సమస్యను మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్ళానని తెలిపారు. డివిజన్ కు రూ 2 కోట్లు నిధుల ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ నిధులు విడుదల కాగానే మౌలాలిలో ఈ రోడ్లు అన్నీ తప్పకుండా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం ఆమె మెహదీ జంగ్ కాలనీ లో పర్యటించారు.ఈ కాలనీలో కూడా మెయిన్ రోడ్డు, హనుమాన్ టెంపుల్ దగ్గర సీసీ రోడ్డు వేయిస్తానని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

## అల్మాస్ గూడ కమాన్ వద్ద ప్రతిపాదిత వైన్ షాప్ పర్మిషన్ రద్దు చేయాలి : సీఐటీయూ

### "ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 29):పలు ఎక్సైజ్ అధికారులకు కార్పొరేషన్ కమిషనర్ కు వైన్ షాపు పర్మిషన్ రద్దు చేయాలని సిఐటియు వినతి పత్రం అందజేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ మండలం సీఐటీయూ ఆధ్వర్యంలో అల్మాస్ గూడ కమాన్ సమీపంలోని ప్రశాంత్ హిల్స్ మెయిన్ రోడ్డుపై నూతనంగా ఏర్పాటు చేయబోయే వైన్ షాప్‌కు సంబంధించి జరుగుతున్న మరమ్మత్తు పనులను నివారించాలని, వెంటనే పర్మిషన్‌ను రద్దు చేయాలని ఎక్సైజ్ శాఖ మద్యం నిషేధం అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు దాసరి బాబు మాట్లాడుతూ..ప్రశాంతి హిల్స్, సిర్లా హిల్స్, సాయి బాలాజీ టౌన్‌షిప్, ప్రగతి హిల్స్, మీర్ పేట్ వంటి నివాస ప్రాంతాలకు సమీపంలో వైన్ షాప్ ఏర్పాటు చేస్తే చట్టవ్యవస్థకు భంగం కలగడం, యువత చెడు మార్గాలకు దారి తీయడం, అలాగే ప్రాంతంలోని ఇరుకైన రహదారుల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు.

అంతేకాక, చుట్టుపక్కల దేవాలయాలు, చర్చిలు, అంబేద్కర్ పార్క్ వంటి ప్రజా స్థలాలు ఉన్న నేపథ్యంలో వైన్ షాప్ స్థాపన పూర్తిగా అనుచితమని, స్థానిక మహిళలు, చిన్నారులు, వృద్ధులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు.గతంలో ఇదే ప్రదేశంలో వైన్ షాప్ ఉండగా అనేక అవాంఛిత సంఘటనలు చోటు చేసుకున్న కారణంగా దాన్ని తొలగించారని, ఇప్పుడు మళ్లీ రీఓపెన్ చేయడం సరైన నిర్ణయం కాదని స్పష్టం చేశారు. వెంటనే పర్మిషన్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో శివ, నీలం వెంకయ్య, దన్నోజు మల్లికార్జున్, వి. లక్ష్మారెడ్డి, కె. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ మహోత్సవం

- "స్వామి మహా పడిపూజలో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి"
- "మీర్ పేట్,బడంగ్‌పేట్ కార్పొరేషన్లలో ధార్మిక కార్యక్రమాలకు హాజరు"





బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 29): నాదర్గుల్ కు చెందిన కందికంటి మురళీ మోహన్ గౌడ్ గురు స్వామి శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ మహోత్సవంగా నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి బడంగ్‌పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో నిర్వహించిన పలు ధార్మిక కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాదర్‌గుల్‌కు చెందిన కందికంటి మురళీ మోహన్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ అయ్యప్ప స్వామి మహాపడిపూజను తోట యట్టారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కే. ఎల్ ఆర్ స్వామివారి అర్చన, హారతిలో పాల్గొని హరిహరసుడి దీవెనలు పొందారు. భక్తి పరవశంగా జరిగిన ఈ పూజలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తదుపరి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టి కె ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ నవగుండాత్మక, నవచండీ పూర్వక, సుదర్శన లక్ష్మీ సహిత రుద్రయాగంలో నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కెఎల్ఆర్ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతం కావాలని, అంతర్జాతీయ పెట్టుబడులు సమృద్ధిగా రావాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా టీ కే ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి కలిసి కే ఎల్ ఆర్ ను శాలవాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష- దివాస్ వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పి మైలురాయిగా నిలిచిన దీక్ష దివాస్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయం నందు దీక్ష దివాస్ సందర్భంగా పార్టీ జెండాని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం గండి మైసమ్మ చౌరస్తాలోని మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కు వెళ్లారు. అనంతరం

కార్పొరేటర్ రోజా దేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకి ఇవాళ శుభకరమైన రోజు అని అన్నారు. ఎందుకంటే మనకు తెలంగాణ రాష్ట్ర సాధన ఎన్నో ఏళ్లుగా కష్టపడిన రానీ తెలంగాణను కెసిఆర్ 2001లో పార్టీని స్థాపించి ఉద్యమం నడిపించారన్నరు.తెలంగాణ ప్రజలందరికీ ఏకతాటిపైకి తీసుకువచ్చి 29 నవంబర్ 2009 దీక్ష చేపట్టి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదం తోటి ప్రారంభించి పది రోజులు దీక్ష చేయడం వలన ఆరోజు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణని గత్యంతరం లేని పరిస్థితిలో 9 డిసెంబర్ 2009 నాడు తెలంగాణ నీ ప్రకటించారన్నారు. 2 జూన్ 2014 రోజు నా తెలంగాణను ఏర్పాటు చేసి ప్రజలకు విముక్తి కలిగించిన దాంట్లో కేసీఆర్ విజయం సాధించమన్నారు. తెలంగాణ ప్రజలు మర్చిపోలేని రోజు అలాగే ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అలాంటి పరిస్థితులను తెలంగాణ ప్రజలకి చూపిస్తున్నారు. కావున మరొకసారి తెలంగాణ ప్రజలందరూ కూడా కేసీఆర్ వైపు ఉండి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిని చేసుకునే విధంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, శ్రీనివాస్, సత్యనారాయణ, జగదీష్ గౌడ్, రామచందర్, రవీందర్ రావు, నరసింహారెడ్డి, మోహన్ రావు, మల్లయ్య, శేఖర్, బండప్ప, యాదగిరి, ప్రవీణ్, బాబు, విక్రమ్, చిన్న, సోమేష్ ,అరవింద్, రవి, మోహన్ చారి, శ్రీనివాస్, జై, కుమార్, వెంకటేశ్వరరావు, సంతోష్, నవీన్, హరి, అనిల్, ప్రవీణ్, మల్లేష్, నవీన్ చారి, వెంకట్, మహేష్, మురళి, సతీష్, రామ్మూర్తి, సాయి, రాము, మాధవి రెడ్డి, శైలజ, రాధిక, కరుణ, పాల్గొన్నారు.

## బాలుర గురుకుల పాఠశాలలో డ్రగ్స్, సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

### "ముఖ్య అతిథిగా ఆదిబట్ల ఎస్సై వెంకటేష్"



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 29): సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం బడంగ్పేట్ మున్సిపాలిటీ నాదర్ గుల్ లో నిర్వహిస్తున్న కందుకూరు ఎస్సీ గురుకుల పాఠశాలలో వివిధ రకాల అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిబట్ల ఎస్సై వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులకు సైబర్ క్రైమ్ , డ్రగ్స్ నివారణ , డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, ర్యాగింగ్ నివారణ, పోలీసు చట్టాలు, క్రమశిక్షణకు సంబంధించిన అంశాలు మొదలగు విషయాల పైన అవగాహన కల్పించారు. "క్రమశిక్షణ లేని చదువు వాసన లేని పువ్వు లాంటిదని పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సి. శ్రీకాంత్ వివరించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల సైదులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమనే విషయాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులని, యువత దేశానికి వెన్నెముక లాంటి వారిని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్

### అన్ని కాలనీలలో పార్కుల సుందరీకరణకు చర్యలు






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పీవీఎన్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ పనుల ను పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకుంటా నని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయ న, డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీ పార్క్ లో సుందరీకరణ పనులను ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని స్పష్టం చేశా రు. డివిజన్ పరిధిలోని వివిధ పార్క్ ల సుందరీ కరణకు తగిన చర్యలు తీసుకుంటు న్నట్లు చెప్పారు.పివిఎన్ కాలనీ పార్క్ లోపల సుందరీకరణ పనులలో భాగంగా త్వరలోనే జిమ్ పరికరాలను కూడా ఏర్పాటు చేయిస్తా నని చెప్పారు. అదే విధంగా ఈ కాలనీలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ సదుపాయా లను కల్పిస్తానని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,కాలనీవాసులకు హామీనిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్స్పె క్టర్ రజనీకాంత్ పీ వీ ఎన్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు వేముల వెంకటేష్, యాద గిరిరెడ్డి, బాల్ రెడ్డి, నర్సరాజు, శ్రీరాములు, బుచ్చయ్య, నరసింహారెడ్డి, దశరథ్, కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి, సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, సచి న్, హరికిషన్, కిషోర్, వినయ్, ఎస్ఎఫ్ఏ శేఖ ర్ తదితరులు పాల్గొన్నారు.



## సుదర్శన రుద్ర యాగంలో పాల్గొన్న బీజేపీ నాయకుడు అందెల శ్రీరాములు - “టీకేఆర్ కాలేజీలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన మహాయాగం”

బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 29): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీకేఆర్ కాలేజీలో తీగల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ నవగుండాత్మక, నవచండీ పూర్వక, సుదర్శన లక్ష్మీ సహిత రుద్రయాగం గాంభీర్యంగా నిర్వహించారు. ఈ మహాయాగానికి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు ప్రత్యేక అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. యాగ శాల అంతా గోమయ హవనాల సువాసనతో, మంత్రోచ్ఛరణలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి కలిసి శ్రీరాములుని ఘనంగా సన్మానించారు. ఈ యాగంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డితో పాటు పలువురు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీర్వచనాలు పొందారు.

## పెద్ద షాపూర్ సర్పంచ్ అభ్యర్థులుగా చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్

### దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ నామినేషన్ దాఖలు





శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : శంషాబాద్ మండలం పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీలలో ఒకటైన పెద్ద షాపు గ్రామపంచాయతీకి జరుగుతున్న ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ అభ్యర్థులుగా చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ మరియు దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ శనివారం నాడు నామినేషన్ పత్రం దాఖలు చేశారు. చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ గతంలో సర్పంచ్ గా ఎంపిటిసిగా సేవలందించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీటీసీగా పోటీ చేసి ఓటమి చవి చూసిన సత్యనారాయణ గౌడ్ మరోసారి ఆయన సతీమణి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ సర్పంచ్ అభ్యర్థిగా రంగంలోకి దింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరి సహకారంతో వారి ఆశీర్వాదంతో విజయం సాధించి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని చెక్కల స్పందన చంద్రశేఖర్ ముదిరాజ్ తెలిపారు అనంతరం దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారికి కనీస సౌకర్యాలు అందించడంతోపాటు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను సక్రమంగా చేరే విధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని సునీత గౌడ్ తెలిపారు.

## చివరి రోజున ఉత్సాహంగా వార్డు సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు..

### - పెద్ద తుప్పర తాండ సర్పంచ్ అభ్యర్థిగా పాండు నాయక్.. - పాండు నాయక్ ను బలపరిచిన మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్







శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 29) : శంషాబాద్ మండల్ పరిధిలోని పెద్ద తుప్పర తండా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పాండు నాయక్ శనివారం నాడు భారీ ఎత్తున గ్రామస్తులతో పాల్గొని నామినేషన్ దాఖలు చేశారు. శనివారం నాడు మూడవరోజు నామినేషన్ల ప్రక్రియ జోరు అందుకుంది, శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తుప్పర తాండ సర్పంచ్ అభ్యర్థిని మాజీ సర్పంచ్ హస్లి రాములు నాయక్ మాజీ ఉపసర్పంచ్ బలపరిచి పాండు నాయకులు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు సమర్పించారు.. శంషాబాద్ మండలంలోని 21 గ్రామాల అభ్యర్థులు నామినేషన్ దాఖలు ఇచ్చారు. కవ్వగుడ దేవరకొండ సుజాత రమేష్, నర్కుడ నాన్న వాళ్ళ కుమార్ యాదవ్, గడ్డం శేఖర్ యాదవ్, బుర్కుంట సతీష్, చౌదరిగుడా కోమ్ము మనీషా గోపాల్, మల్చలం లక్ష్మి లింగం, నామినేషన్ దాఖలు చేశారు.

## బాలాపూర్‌లో గాంభీర్యంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ

### - “శ్రీవిద్య టౌన్ షిప్ లో భక్తిశ్రద్ధలతో మల్లన్న, సత్యనారాయణ స్వామి పూజలు...” -“పూజా మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత నర్సింహారెడ్డి దంపతులు”



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 29): శ్రీ శ్రీ అయ్యప్ప మహా పడిపూజ తోపాటు భక్తిశ్రద్ధలతో మల్లన్న, సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నేతలు మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ వై.బి.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో కొంతం గోవర్ధన్ రెడ్డి, కొంతం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మహాపడి పూజ మహొత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహొత్సవానికి ప్రత్యేక అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు హాజరై స్వామివారి దర్శనం చేశారు. అలాగే 20వ డివిజన్ శ్రీవిద్య టౌన్షిప్ కాలనీ ఒంగూరి సత్యనారాయణ నివాసంలో మల్లన్న పూజ, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి దంపతులతో పాటు కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పలువురు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు. సాంప్రదాయ వైభవంతో సాగిన ఈ పూజ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మల్లన్న స్వామివారి దీవెనలు పొందారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసి నందుకు నిర్వాహకులను అతిథులు అభినందించారు.



## ఉద్యమ నేత కేసిఆర్

### జల్ పల్లిలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని చేపట్టిన బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 29):తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శాంతియుతంగా, ప్రాణ త్యాగమే అస్త్రంగా పెట్టి దీక్ష దివాస్ చేపట్టిన ఉద్యమనేత కేసిఆర్ అని జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు. ఉద్యమనేత కేసిఆర్ 2009 ఆమరణ దీక్షను పురస్కరించుకొని శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నవంబర్ 29, 2009లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం భారతదేశం ప్రపంచానికే ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కాబట్టే, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు అన్యాయం, అవమానం ఎదురైనప్పుడు వాటి పరిష్కారం కోసం, తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం నుంచి విఘాతం కలిగించడానికి కేసీఆర్ 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారన్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఉద్యమం ద్వారా సకల జనులను ఏకం చేసి, ఉద్యమాన్ని స్వరాష్ట్ర ఏర్పాటు తీరానికి చేర్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. నాటి పాలకుల మెడలు వంచి తెలంగాణను కొట్లాడి సాధించిన కేసిఆర్ మహాపురుషుడన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపియం పార్టీ సీనియర్ నాయకులు , యాచారం మండల సిపియం మాజీ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య అకాలమరణం



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 29): సిపియం పార్టీ సీనియర్ నాయకులు , యాచారం మండల సిపియం మాజీ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య శనివారం అకాలమరణం చెందారు. కిడ్నీ సంబందించిన వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నారని సిపిఎం మండల పార్టీ నాయకులు తెలిపారు. సిఐటియులో కార్మికుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని, ఆయన లేరన్న విషయం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, పార్టీలో ఆయన లేని లోటు పూడ్చలేము అని పేర్కొన్నారు. నిరంతరం పేద ప్రజల కోసం తపించిన బ్రహ్మయ్య హఠాత్ మరణం తనను కలచి వేసిందని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) బ్రహ్మయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## వీరన్న పేజిట్‌లో సర్పంచ్, వార్డు మెంబర్లు నామినేషన్లు దాఖలుకు సిద్ధం అయ్యారు

### - కానీ అంతలోనే స్థానిక ఎమ్మెల్యే ఫోన్...? - సర్పంచ్ పదవికి నామినేషన్ వేసే వ్యక్తికి నీకు ఎంపిటిసి బీ ఫామ్ ఇస్తానని హామీ - ? గందరగోళానికి గురయిన వార్డు సభ్యులు

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు:29): చౌదరి గూడెం మండల పరిధిలోని వీరన్న పెట్ లో గతవారం లో గ్రామపచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాక ముందు నుంచి కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకుడు గ్రామములో ని ఓటర్ల ఆకర్షణలో మునిగి ఓటర్లు ఏమి కావాలన్న వారి కోరికలను తీర్చారు. తీరా నామినేషన్లు దాఖలు చేసే ఆ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలుసమయానికి స్థానిక ఎమ్మెల్యే ఫోను చేశారు. ఎమ్మెల్యే అఫార్ నికు ఎం పి టి సి, బి ఫామ్ నికే ఇస్తానని హామీ ఇవ్వడంతో సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్యానల్ వార్డు మెంబర్లు నామినేషన్లు పత్రాలను చింపి విసిరేసి సర్పంచ్ అభ్యర్థి పై చిందులు త్రొక్కుతూ పెద్ద గందర గోళం చేశారు.